**8.భావకవిత్వ  శాఖలో కృష్ణశాస్త్రి స్థానమెట్టిది?     (లేదా)**

**భావ కవిత్వానికి కృష్ణశాస్త్రి సేవ ఎట్టిది ?          (లేదా)**

**దేవులపల్లి కృష్ణశాస్త్రి కవిత్వ తత్వం ఎట్టిది?**

జ )  ఆధునిక తెలుగు సాహిత్యంలో తొలి కవితా ఉద్యమం భావకవితా ఉద్యమం. పరాయి పాలనలో మగ్గుతున్న జాతిలో క్రమంగా జాతీయ భావాలు రూపుదిద్దుకున్నాయి. ఈ భావాలు భావ కవిత్వాన్ని ప్రభావితం చేశాయి. 1910 తరువాత వచ్చిన కవిత్వాన్ని భావ కవిత్వం అని వ్యవహరించారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి దీనిని 'భావగీతం' అని పేర్కొన్నారు.

**భావ కవిత్వ లక్షణాలు:**

ఆత్మాశ్రయత్వం, స్వేచ్ఛా ప్రియత్వం, గాన యోగ్యత, శృంగారం, ప్రకృతి ,భక్తి, స్మృతి.

**కృష్ణశాస్త్రి జీవితం- రచనా విశేషాలు:**

కృష్ణశాస్త్రిగారు 1997 నవంబర్ఒ1వ తేదీన తూర్పు గోదావరి జిల్లా చంద్రంపాలెం అనే గ్రామంలో జన్మించారు. వీరి

తల్లిదండ్రులు సీతమ్మ, తమ్మన్న శాస్త్రి .1923లో రాజమండ్రిలో ఏర్పాటు చేయబడిన కవితాగోష్ఠి లో కృష్ణశాస్త్రి మొట్టమొదటి కవితా గానం చేశారు. నాటినుండి ఆంధ్ర దేశం అంతటా సంచరిస్తూ భావ కవిత్వ ప్రచారం సాగించారు.

**బిరుదులు సన్మానాలు:**

1940లో 'భావ కవి చక్రవర్తి' అనే బిరుదు పొందారు. 'కళాప్రపూర్ణ' 'పద్మభూషణ్' అనే బిరుదులున్నాయి. మేఘసందేశం చిత్రం లో 'ఆకులో ఆకునై' పాటకు ఉత్తమ గేయ రచయితగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బహుమతి ప్రకటించింది. కృష్ణశాస్త్రిని శ్రీ శ్రీ 'ఆంధ్రషెల్లీ' అని కీర్తించారు.

**కృష్ణశాస్త్రి రచనలు పరిచయం:**

దేవులపల్లి కృష్ణశాస్త్రి బాల్యం నుండి రచనా వ్యాసంగాన్ని ప్రారంభించారు. 1920 లో ఆకులో ఆకునై అనే గేయాన్ని రచించారు.ఈ గేయం భావ కవిత్వానికి ప్రతినిధి. భావకవిత్వానికి విజయ పతాకం.

**అ) గేయ రచనలు:**

కృష్ణపక్షం, కన్నీరు, ప్రవాసం ,ఊర్వశి ,మహతి, వేమన పద్యాలు, పల్లకి,ఋగ్వీథీ, తిరుప్పావు ,మేఘమాల, కృష్ణ రజని ,పిల్లల పాటలు వీరి గేయ రచనలు.

**ఆ) శ్రవ్య నాటికలు:**

1951 - 62 మధ్య కాలంలో దేవులపల్లి 27 శ్రవ్య నాటికలు రచించి ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం నుండి ప్రసారం చేయించారు వాటిలో శర్మిష్ఠ ప్రధానమైనది

ఇవే కాకుండా విప్రనారాయణ ,మాళవికాగ్ని మిత్రం, కుమారసంభవం అనే యక్షగానాలను, రేడియో ప్రసంగాలు, పీఠికలు ,ఇంటర్వ్యూలు ,ఉపన్యాసాలూ వంటి వచన రచనలను చేశారు. మల్లీశ్వరి చలనచిత్ర కృష్ణశాస్త్రి సినిమా రచనా జీవితం ప్రారంభమైంది.

**కృష్ణశాస్త్రి కవిత్వ శిల్పం:**

దేవులపల్లి కృష్ణశాస్త్రి కవిత్వమంతా పద్య గేయ మిశ్రమం. కృష్ణశాస్త్రి భాష కొత్త పాతల మేలుకలయికతో నిండివుంటుంది. బానిసత్వపు బాధను  'స్వేచ్ఛ' అనే ఖండికలో పేర్కొన్నారు.

ప్రకృతిలోని సుకుమారమైన పుష్పాలను స్త్రీలతోను, పుష్ప సౌందర్యాన్ని స్త్రీ సౌందర్యంతో అనేక సందర్భాలలో వర్ణించారు.

భావకవుల ప్రధాన కవితా వ్యాసంగం ప్రకృతి ఆరాధన . అది కృష్ణశాస్త్రి లో ఎక్కువగా కనిపిస్తుంది. కృష్ణపక్షం, ప్రవాసం, ఊర్వశి ఖండకావ్యాలు వీటికి తార్కాణాలు.

స్వేచ్ఛ ప్రియత్వం కృష్ణశాస్త్రి కవిత్వంలో మరొక ప్రధాన లక్షణం. '**నవ్వివోదురు గాక నాకేటి సిగ్గు**' అని అని తన స్వేచ్ఛా ప్రియత్వాన్ని చాటుకున్నారు. ఒంటరితనాన్ని అనుభవించి, దాని వలన తనకు కలిగిన బాధను వివరించారు. అందుకే '**కృష్ణశాస్త్రి బాధ ప్రపంచానికి బాధ ప్రపంచం ప్రపంచం శ్రీ శ్రీ బాధ**' అనే చమత్కారం సాహిత్య లోకంలో చోటు చేసుకుంది.

**సామాజిక దృష్టి:**

కృష్ణశాస్త్రి కవిత్వం లో ఆత్మనివేదనమే కాకుండా సామాజిక చైతన్యం కూడా కనిపిస్తుంది . రెండవ ప్రపంచ సంగ్రామం సందర్భంలో 'ఆకలి' అనే గీతాన్ని రచించారు. రైతు భూస్వామి పీల్చిపిప్పి చేస్తున్నాడనే అంశాన్ని నిరసించారు.

**జాతీయ భావ ప్రబోధం:**

కృష్ణశాస్త్రి భారత జనయిత్రి కి నివాళి పడుతూ స్వాతంత్ర్యోద్యమాన్ని వర్ణించే గేయ రచన చేశారు.

**'జయ జయ జయ ప్రియ భారత దివ్య ధాత్రి'** అని కీర్తించారు

దేవులపల్లి కృష్ణశాస్త్రి వస్తువులోనూ, ఛందస్సులోనూ, భాషలోనూ, స్వేచ్ఛను ఆశించారు. భావకవితా యుగంలో తనదైన విశిష్ట ముద్రను సాధించారు. ఆధునికాంధ్ర సాహిత్యంలో ప్రముఖ స్థానాన్ని సంపాదించుకున్నారు